క్లుప్తంగా

నిరుపయోగంగా ధోబీ ఘాట్లు



మల్లెలమడుగులోని ధోబీ ఘాట్లు

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రాపురం గ్రామాల్లో ధోబీ ఘాట్లు నిరుపయోగంగా ఉన్నాయి. 2005లో అప్పటి ప్రభుత్వం వీటిని నిర్మించి నీటి సౌకర్యం కల్పించి సమీకృత మరుగుదొడ్లు నిర్మించింది. రజకులకు దోభీ ఘాట్లు సౌకర్యంగా ఉండేవి. క్రమంగా సౌకర్యాలు లేక నిరూపయోగంగా మారాయి. ధోబీ ఘాట్లను ఉపయోగంలోకి తీసుకురావాలని రజకులు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోలేదు. ఆ ప్రాంతంలో చెట్లు, చెత్తా చెదారంతో దర్శనమిస్తున్నాయి. వెంటనే వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని రజకులు కోరుతున్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

చర్ల: చర్లలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలను నిర్వహించారు. చర్లలో జరిగే వారపు సంతకు సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా, బీజాపూర్ జిల్లాల్లోని అటవీ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలి వస్తుండగా వారి మాటున మావోయిస్టులు, మిలీషియా సభ్యులు, కొరియర్లు, సానుభూతిపరులు రావచ్చునన్న అనుమానంతో పోలీసులు ఈ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లకు వచ్చే ప్రధాన రహదారులైన లెనిన్‌కాలనీ, లక్ష్మీకాలనీ, తాలిపేరు ప్రాజెక్టు, కలివేరు క్రాస్‌రోడ్, ఆర్ కొత్తగూడెం తదితర ప్రాంతాలలో మోహరించిన సివిల్, స్పెషల్ పార్టీ సీఆర్‌పీఎఫ్ పోలీసులు.. వచ్చిపోయే వారిని నిశితంగా తనిఖీ చేశారు. పలువురు ఆదివాసీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించి నిర్ధారించుకున్న తరువాత విడిచిపెట్టారు. సీఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి తనిఖీలను నిర్వహించారు.

తోపుడు బండ్లు అందజేత

భద్రాచలంఅర్బన్: భద్రాచలం రోటరీ క్లబ్, మొయినాబాద్ రోటరీ క్లబ్ సంయుక్తంగా ఆదివారం తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి ప్రారంభించారు. దాదాపు రూ.2లక్షల విలువ గల 12 తోపుడు బండ్లను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ.. తోపుడు బండ్లు వితరణగా అందజేసే కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవసరమున్న వారికి సహాయం చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటర్ల క్లబ్ ఆఫ్ భద్రాచలం కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ గవర్నర్ వేణుగోపాల్ మరియూ పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు, మునికేశవ్, రఫీ, మధు, అజయ్ కుమార్, అజీమ్ చలపతి, శ్రీధర్ రెడ్డి, సాంబశివరావు, బందు నరసింహ రావు, చైతన్య, పాషా , ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు చేయూత

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో గల కూనవరం రోడ్డులో ఉన్న సాయిబాబా ఆలయం వద్ద శుక్రవారం ఓ యాచకుడు మాణిక్యం వెంకటేశ్వర్లు మృతి చెందాడు. కాగా కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం ఈ మృతదేహన్ని భద్రాచలం ఏరియా ఆస్పత్రిలోని మార్చురీలో ఉంచారు. అయితే ఆదివారం రోజున ఈ శవం అంత్యక్రియలు నిర్వహించేందుకు గాను పట్టణానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్, సభ్యులు బండారు కృష్ణయ్య, గుడుమాసు వెంకట సత్యనారాయణ, రామకృష్ణ, సాయి చంద్ లు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని భద్రాచలం టౌన్ ఎస్ఐ పీవీఎన్ రావుకి అందించారు. అనాథ శవానికి అంత్యక్రియల నిర్వహిణకు నగదు అందజేసిన వారిని భద్రాచలం టౌన్ ఎస్సై పీవీఎన్‌రావు అభినందించారు.

ఆదివాసీలకు చలివేంద్రం

చర్లరూరల్: చర్లలో ప్రతీ ఆదివారం జరిగే సంతకు, మిగతా రోజుల్లో కూడా చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఛత్తీస్‌ఘడ్ నుంచి అనేక మంది ఆదివాసీలు నిత్యావసర సరుకుల కోసం చర్లకు వస్తుంటారు. ఎంతో దూరంనుండి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు రఘు థియేటర్ రోడ్డులోని చిన్న బార్బర్ నడిపించుకునే గోరింట్ల వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు అనే అన్నదమ్ములు తన షాపుల ముందే తన సొంత ఖర్చులతో మట్టి కుండలతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చుతూ వస్తున్నాడు. ఇది గమనించిన చర్ల 1996–1997 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు నాలుగు సంవత్సరాల క్రితం రూ.20 వేల విలువ చేసే వాటర్ కూలర్‌ను ఇచ్చారు. అప్పటి నుండి నేటి వరకు సుమారు పదకొండు సంవత్సరాలుగా సొంతంగా మంచినీళ్లను కొని ఏజన్సీ గ్రామాల ఆదివాసీల దాహార్తిని తీర్చుతున్నారు.

జయజయహే తెలంగాణ



భద్రాచలంటౌన్: జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వైద్యశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం కొనసాగిన ఆందోళనలను వివరించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దమ్మపేట: కోర్టులో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి రామారావు



భద్రాచలంఅర్బన్: ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జడ్జి వెంకటేశ్వర్లు



మణుగూరుటౌన్: తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరురూరల్: చిత్రపటాల వద్ద కొబ్బరికాయ కొడుతున్న మెజిస్ట్రేట్ సూరిరెడ్డి



మణుగూరురూరల్: ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న సీఈ బిచ్చన్న



భద్రాచలంఅర్బన్: ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో పోలీసులు



అశ్వారావుపేట: ఆయిల్‌పామ్ కార్యాలయంలో డీవో బాలకృష్ణ



భద్రాచలంటౌన్: జెండా వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దమ్మపేటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నరేష్



మణుగూరుటౌన్: మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో..



అన్నపురెడ్డిపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..



చర్లరూరల్: ఆస్పత్రిలో డాక్టర్ సాయి వర్ధన్



బూర్గంపాడు: తెలంగాణ ఉద్యమకారులను అభినందిస్తున్న మండల అధికారులు



మణుగూరుటౌన్: పీవీకాలనీలో సింగరేణి అధికారులు, యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో..



అశ్వారావుపేట: వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్



కరకగూడెం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రేగా కాళిక



ములకలపల్లి: పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నాగమణి



అశ్వాపురం: ఉద్యమకారులను సన్మానిస్తున్న ఎంపీపీ సుజాత, భిక్షమయ్య, నాయకులు



గుండాల: ఆళ్లపల్లిలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆధ్వర్యంలో..



చండ్రుగొండ: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జెండాకు అభివాదం చేస్తున్న ఎంపీపీ పార్వతి



తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కరకగూడెం: తహసీల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగప్రసాద్



గుండాల: ఆళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



చర్ల: పతాకావిష్కరణ చేస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు రవికుమార్



అశ్వారావుపేట: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంబాబు



చండ్రుగొండ: పోలీస్‌స్టేషన్‌లో వేడుకలు నిర్వహిస్తున్న పోలీసులు



అశ్వాపురం: తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో వైస్‌ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు ఆధ్వర్యంలో..

24 గంటలూ సరఫరా చేయాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో వ్యవసాయం చేసే రైతులకు నిరంతరం 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతులు ఆదివారం విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్ కు వినతిపత్రం అందించారు. భద్రాచలం పట్టణ శివారులో ఉన్న 200 ఎకరాలలో వ్యవసాయ భూములకు సంబంధించిన విద్యుత్ లైన్లను తెలంగాణలో కలపాలని కోరారు. రాష్ట్రాలు విడిపోయి పది ఏళ్ల అయినా ఇప్పటి వరకు భద్రాచలంలో వ్యవసాయం చేస్తున్న రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌ను వినియోగిస్తున్నారని, అదే విధంగా విద్యుత్ స్తంభాలు విరిగిపోయినా కూడా ఇరు రాష్ట్రాల అధికారులు పట్టించుకోవడం లేదని వెల్లడించారు. దీని కారణంగా వ్యవసాయ భూములకు నీరు అందడం లేదని ఆదివారం రైతులు భద్రాచలం విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.



విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

ఈ కార్యక్రమంలో భద్రాచలం సొసైటీ చైర్మన్ అబ్బినేని శ్రీనివాస్, పరిమి శ్రీనివాసరావు, కొడాలి శ్రీనివాసరావు, అశోక్, వెంకట రామయ్య, దారపునేని కృష్ణ, ప్రవీణ్, చిట్టిబాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టులు.. ప్రమాదాలకు నెలవులు



కల్వర్టు వద్ద ఏర్పడిన పెద్ద గొయ్యి



మరో కల్వర్టు వద్ద సీసీ రోడ్డు కింద భాగంలో కోతకు గురైన దృశ్యం..

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పాత నారంవారిగూడెం నుంచి శ్రీరంగాపురం (విజయదుర్గ ఆలయం) వెళ్లే రహదారిలో ఉన్న కల్వర్టులు ప్రమాదాలకు నెలవులుగా మారాయి. రెండేళ్ల క్రితం పాత నారంవారిగూడెం నుంచి వైకుంఠధామం సమీపం వరకు సీసీ రోడ్డుతోపాటు, ఇదే మార్గంలో లక్షలాది రూపాయల వ్యయంతో రెండు చోట్ల కల్వర్టలను నిర్మించారు. కాగా రెండు చోట్ల నిర్మించిన కల్వర్టల దగ్గర ఇటీవలె కురిసిన వర్షాలకు వరద అధికంగా ప్రవహించడంతో మట్టి కోతకు గురైంది. దీంతో కల్వర్టుల వద్ద పెద్ద గొయ్యి పడటంతోపాటు సీసీ రోడ్డు కింద భాగంలో మట్టి కోతకు గురై బుంగ పడింది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలకు ప్రమాదం పొంచి ఉంది. కాగా ప్రమాదకరంగా ఉన్న ఈ కల్వర్టులు సంబంధిత అధికారులకు పట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ముగిసిన పెద్దమ్మతల్లి జాతర

చండ్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ఆదివాసీల ఇలవేల్పు పెద్దమ్మతల్లి దేవత జాతర ఆదివారం ముగిసింది. ఆదివారం తెల్లవారుజామున పెద్దమ్మతల్లి అగ్నిప్రవేశం కార్యాన్ని వందలాది మంది భక్తులు వీక్షించారు. అనంతరం దేవత ఎదుట భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర ముగిసినట్లు ఆదివాసీ పూజారులు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

దమ్మపేట: మండల మోటర్ వర్కర్ల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రం దమ్మపేట గ్రామంలో ఆదివారం మోటర్ వర్కర్ల మండల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా సీహెచ్.ఏసుదాస్, ఉపాధ్యక్షుడిగా ఆర్.లోకేష్, ప్రధాన కార్యదర్శిగా నవీన్, కోశాధికారిగా పాండురంగచారి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. మోటర్ వర్కర్లకు బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సెల్ టవర్ తొలగించాలని ఆందోళన

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో గల ఓ ప్రముఖ కంపెనీకి చెందిన సెల్‌ఫోన్ టవర్‌ని తొలగించాలని ఆ కాలనీ వాసులు ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన ఈ సెల్ టవర్‌ని వెంటనే తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. కాగా ఇదే విషయం పై సదరు ఇంటి యజమానికి కాలనీ వాసులు ఈ విషయాన్ని వివరించి, టవర్‌ను తొలగించాలని కాలనీ వాసులు కోరారు.

బిల్లులు విడుదల చేయాలి

దుమ్ముగూడెం: ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యలమంచి సీతారామయ్య భవన్‌లో సీపీఎం మండల కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులు కొలతలతో సంబంధం లేకుండా రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి సమ్మర్ బోనస్ నిధులు విడుదల చేయాలని అన్నారు. ఒక్కో కుటుంబానికి 200 రోజులు పని దినాలు పెంచాలని, పని ప్రదేశంలో తాగునీరు, టెంటు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న అన్నవరపు కనకయ్య

మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు యలమంచి రవికుమార్, మర్మం.చంద్రయ్య, కోర్స చిలకమ్మ, బొల్లి సూర్య చంద్రరావు, శ్రీనుబాబు, బేగ్, వాగే ఖాదర్ బాబు, వీర్రాజు, వెంకటనర్సయ్య, మర్మం సమ్మక్క, పూనెం శోభరాణి, సరియం ప్రసాద్, కొమరం చంటి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగునీరు



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

ములకలపల్లి: నడిరోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగు నీటిలో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముక్కులు పగిలేలా వస్తున్న దుర్గంధానికి ఏమిచేయలో పాలుపోక ఎలాగోలా గడిపేస్తున్నారు. ములకలపల్లిలో మూడు నెలల క్రితం సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు చేస్తున్నారు. దీనిలో బాగంగా ఆర్అండ్‌బీ పరిధిలోని ఇళ్ల మందర నిర్మాణాలను కూల్చి వేయగా, చిన్నపాటి మురుగు నీటి కాలువ కూడా పూడిపోయింది. దీంతో రోడ్డు పైకి మురుగునీరు వచ్చి 'దుర్గంధం వెదజల్లుతోంది' శీర్షికన 'సాక్షి'లో కథనం ప్రచురితం కాగా, అధికారులు స్పందించారు. జేసీబీ సహాయంతో తాత్కాలికంగా మురుగునీటి కాలువ నిర్మించారు. అయితే క్రమేపీ కాలువ పూడిపోవడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. గతంలో మాదిరిగానే మురుగంతా రోడ్డెక్కడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.